# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**తేది:08.03.2021**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం వర్శిటీ ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.మెర్సీ జ్యోతి, అడిషనల్ కోఆర్డినేటర్ డా.డి.మాబునిల ఆధ్వర్యంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య అక్యుటర్ బాబు అధ్యక్షతన కందుకూరి వీరేశలింగం ఆడిటోరియం సెమినారు హాలులో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... జీవితానికి స్త్రీ పురుషులిద్దరూ రెండి చక్రాలన్నారు. ఎందరో మహానుభావులు, శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు లాంటి వారు వితంతు వివాహాలను ప్రోత్సహించి వారి జీవితాలను మార్చుకునేందుకు అవకాశం కల్పించారని అన్నారు. బాల్య వివాహాలను వ్యతిరేకించి, స్త్రీల మానసిక చైతన్యానికి బాటలు వేశారన్నారు. ఇంకా గురజాడ అప్పారావు గారు కూడా మహిళా సాధికారత గురించి ఎన్నో రచనలు చేశారన్నారు. కన్యాశుల్కం కూడా ఈ కోవలోకి వస్తుందన్నారు. మా అమ్మ గారు నిరక్షరాస్యులైనప్పటికీ మమ్మల్ని అందరినీ బాగా చదవించి ఉన్నత స్థానాల్లో నిలిపినందుకు అమ్మను స్మరిస్తూ ఈ ప్రసంగాన్ని మొదలు పెడుతున్నాని అన్నారు. 10వ తరగతి కూడా చదవని యుద్ధనపూడి సులోచనారాణి తెలుగులో 78 నవలలు రాశారన్నారు. ఇంకా ముప్పాళ్ళ రంగనాయకమ్మ లాంటి రచయితలు కూడా స్త్రీ వాద రచనలు కొనసాగించారన్నారు. ప్రతి ఒక్కరూ స్త్రీ జనోద్ధరణకు పాటుపడాలని పిలుపునిస్తూ ప్రసంగాన్ని ముగించారు.

అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వర్శిటీ విద్యార్థినీలకు నిర్వహించిన వకృత్వ, వ్యాస రచన, పాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య సత్యవాణి, ఆచార్య శ్రీదేవి, డా.యశోద, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


DRAVIDIAN UNIVERSITY



